
ప్రజాశక్తి

మంగళవారం 18 జూన్ 2024 | 8 పేజీలు



తిరుపతి



చిత్తూరు

ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు



ముస్లింల సమస్యలు పరిష్కరిస్తాం

బక్రీద్ ప్రార్థనల్లో ఎంఎల్ఎల హామీ

2లో

శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో... అతిథి 'గ్రహాలు'

ఏళ్ల తరబడి బస

భక్తులకు అసౌకర్యం

ఆదాయానికి భారీగా గండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వర క్షేత్రం రాహు కేతు పూజలకు ప్రసిద్ధి కావడంతో రాహుకేతు క్షేత్రంగా విరాజిల్లుతోంది. అయితే ఆలయంలో పనిచేసే కొందరు అధికారులు, సిబ్బంది రాహుకేతువులను మించి వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. వీరి వల్ల ఆలయానికి అపఖ్యాతి, నష్టం వస్తున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న అపవాదు ఉంది. భక్తుల సౌకర్యార్థం నిర్మించిన వసతి గదులను కొందరు ఆలయాధికారులు తమ సొంత బస కోసం వినియోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అది కూడా

2లో





రుయాలో సూపర్ స్పెషాలిటీ వైద్యం

ప్రతిపాదనలకు వైద్యశాఖమంత్రి ఆదేశాలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

రుయాలో సూపర్‌స్పెషాలిటీ వైద్యం అందించే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర వైద్యశాఖ మంత్రి వై. సతీష్ కుమార్ అన్నారు. తిరుపతి రుయా ఆసుపత్రిని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొట్టమొదటిసారి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసుకుని, బాధ్యతలను స్వీకరించి, శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహం కోసం తిరుమలకు కుటుంబ సమేతంగా ఆదివారం విచ్చేశారు. శ్రీవారి దర్శనానంతరం సోమవారం రుయా ఆస్పత్రి లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రుయా ఆసుపత్రి లోపల మొదటగా అత్యవసర విభాగ వార్డును ఆకస్మిక తనిఖీల్లో భాగంగా వైద్య చికిత్స కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులను అక్కడ అందుతున్న వైద్యం గురించి, వైద్యులు వైద్యం అందిస్తున్న తీరును గురించి, నర్సింగ్ సిబ్బంది నాలుగో తరగతి సిబ్బంది వలన ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఓపి విభాగానికి వెళ్లి ఓపి చీటీలు పొందే దగ్గర ఏవైనా

2లో

భక్తుల అంచనాలకు తగ్గట్టుగా సేవలు

8లో

కక్షపూరిత రాజకీయాలు చేయం

ఆరణి

2లో

మొదటిపేజీ తరువాయిలు

అతిథి'గ్రహాలు'

నెలో, రెండు నెలలో కాదు ఏకంగా ఏళ్ల తరబడి. దీంతో భక్తులకు బస అవస్థలు, ఆలయ అదాయానికి భారీగా గండి.

లక్షల్లో జీతాలు తీసుకుంటూ ఇదేం పని..!!

సద్యోముక్తి క్షేత్రంగా..రాహు-కేతు నిలయంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయానికి ప్రతిరోజు 30 వేల మందికి పైగా భక్తులు వస్తుంటారు. నాలుగు వేలకు పైగా రాహుకేతు పూజలు జరుగుతుంటాయి. వసతి గదుల సౌకర్యం మాత్రం చాలా తక్కువ. ఉన్న గదులను కూడా సక్రమంగా వినియోగించడం లేదు. నిర్వహణా లోపాల వల్ల కొన్ని గదులు అధ్వానంగా ఉన్నాయి. అన్ని సౌకర్యాలు ఉన్న గదులను కొందరు రిజర్వు చేసుకోవడంతో ఆలయానికి వచ్చే భక్తులు అవస్థలు పడుతున్నారు. జ్ఞాన ప్రసూనాంబ సదన్ కింది భాగంలో ఉన్న 7 గదులను భక్తులకు అద్దెకు ఇవ్వడం లేదు. అంతేగాకుండా ఎనిమిదో నంబరు గదిని కూడా అద్దెకు ఇవ్వడం లేదు. గతంలో ఇఓగా పనిచేసి బదిలీ అయిన కె.వి సాగర్ బాబు 19 నెలల పాటు అతిథి గహంలో ఉండి వెళ్లారు. ప్రస్తుతం ఈఈ నూకరత్నం సుమారు 10 నెలలుగా 8వ నెంబర్ గదిలోనే ఉంటున్నారు. భక్తులకు అద్దెకు ఇస్తే ఆలయానికి ఆదాయం వస్తుంది. ఆలయానికి అధికారులుగా వస్తున్న వారు అతిథి గహాల్లో తిష్ట వేస్తున్నారు. ఆలయ నిబంధనల ప్రకారం సంవత్సరాల తరబడి అతిథి గహాల్లో అధికారులు నివాసం ఉండడానికి వీల్లేదు. లక్షల్లో జీతాలు తీసుకుంటున్న కొందరు ఆలయాధికారులు ఇలా భక్తుల కోసం నిర్మించిన వసతి గహాల్లో బస చేస్తే ఎలా అన్న సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. భక్తుల సౌకర్యం కోసం నిర్మించిన అతిథి గహాలను అధికారులు నివాసాలుగా మార్చడం ఎంతవరకు సబబో వారికే తెలియాలి. రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. అదీ కాకుండా స్థానికంగానూ నాయకత్వం మారింది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని అతిథి గహాల్లో అధికారులు నివాసం ఉండకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

రుయాలో సూపర్ స్పెషాలిటీ వైద్యం

సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయా? అని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందుతోందని, మందులు అందుబాటులో ఉన్నాయని రోగులు చెప్పారు.జనరల్ మెడిసిన్ విభాగంలో ఇన్‌పేషంట్, రోగి సహాయకులతో ముచ్చటించారు. ఎండాకాలంలో కొద్దిపాటి నీటి సమస్య ఉందని తెలిపారు. రుయాలో ప్రైవేట్ ఆస్పత్రుల కన్నా మెరుగ్గా వైద్యం అందుతుందని తెలిపారు. రుయాలో రేడియాలజీ డిపార్టుమెంట్‌ను మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్య ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరితో రుయా ఆస్పత్రి అభివృద్ధిపై చర్చించారు. రుయాలో సూపర్‌స్పెషాలిటీ వైద్యం అందించేలా ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, టిడిపి నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, సుగుణమ్మ, నరసింహాయాదవ్ పాల్గొన్నారు.

డాక్టర్ టి. జనార్ధన్‌కు ఘన సన్మానం

తిరుపతి సిటి : సీనియర్ జర్నలిస్టు, కమ్యూనిస్టు నేత తూపల్లె జనార్ధన్‌కు ఇటీవల ఎస్ వి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసిన నేపథ్యంలో తిరుపతిలోని సీనియర్ జర్నలిస్టులు, శ్రేయోభిలాషులు సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలోని గ్రంథాలయంలో ఆయనకు ఘన సన్మానం చేశారు. సీనియర్ జర్నలిస్టు గుండ్రాజు సుకుమార్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్ధన్ ఆత్మీయ స్నేహితులు, సన్నిహితులు హాజరై అభినందనలు తెలియజేశారు. సుదీర్ఘకాలం తర్వాత డాక్టరేట్ పొందడం ఆయన పట్టుదలకు నిదర్శనమని, అనుకున్నది సాధించాలనే తపన ఆయనకే సాధ్యమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలూరు గిరిధర్, నరేంద్రరెడ్డి, ఆదిమూలం శేఖర్, లక్ష్మీపతి, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు ఎం.మంజునాధ్ పాల్గొన్నారు.

కక్షపూరిత రాజకీయాలు చేయం : ఆరణి


భూమిపూజలో మేయర్ శిరీష

ప్రజాశక్తి -తిరుపతిటౌన్

త ´ న హయాంలో కక్షపూరిత రాజకీయాలు చేయబోనని ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు అన్నారు. నగరంలోని 11వ డివిజన్ పరిధిలోని పెద్దకాపు లేవుట్ లో కల్వర్ట్ కమ్ సర్వీస్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భూమి పూజ నిర్వహించారు. సోమవారం ఉదయం శ్రీనివాసం కాంప్లెక్స్ కు ఎదురుగా ఉన్న పెద్దకాపు లేవుట్ పరిధిలోని కల్వర్ట్ నిర్మాణం, 15 మీటర్ల సర్వీస్ రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ జరిగింది. పెద్దకాపు లేవుట్ సమస్యను టిడిపి 11వ డివిజన్ ఇన్చార్జీ కంకణాల రజనీకాంత్ నాయుడు, ఈతమాకుల హేమంత్ కుమార్, బిజేపి రాష్ట్ర అధికారప్రతినిధి సామంచి శ్రీనివాస్, టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్ పులుగోరు మురళీలు ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. దీంతో పెద్దకాపు లేవుట్ ను తిరుమల బైపాస్ రోడ్డును కలిపే సర్వీస్ రోడ్డు ప్రాంతాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరిషా, స్థానిక కార్పోరేటర్ ప్రవల్లికా రెడ్డి, ఎస్ ఈ మోహన్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఓట్లేశారని మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కక్ష కట్టి పెద్దకాపు లేవుట్ కు సర్వీస్ రోడ్డు వేయకుండా అడ్డుకున్నారని అన్నారు. కల్వర్ట్‌లు పూర్తి చేయకుండా స్థానికులను, వ్యాపారవర్గాలను కరుణాకర్ రెడ్డి ఇబ్బందులకు గురి చేశారనిఆరోపించారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడుల దష్టికి 22ఏ సమస్య తీసుకెళ్ళి పెద్దకాపు లేవుట్ వాసుల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కక్షపూరిత రాజకీయలు తిరుపతిలో ఇకపై చెల్లవని అభివద్ధే అజెండా అని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే పర్యటనలో వైసిపి పార్టీకి చెందిన మేయర్ డాక్టర్ శిరీష హాజరవడం విశేషం .ఈ కార్యక్రమంలో ఎన్వీప్రసాద్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాద్, మబ్బుదేవ నారాయణ రెడ్డి, జేబి శ్రీనివాస్, పొలకల మల్లిఖార్జున్, నవీన్ కుమార్ రెడ్డి, రాజా రెడ్డి పాల్గన్నారు.

అన్నాక్యాంటీన్లను త్వరలో తెరుస్తాం

నగరంలోని నాలుగు అన్నా క్యాంటీన్లను త్వరలో తిరిగి తెరిపిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. అన్నా క్యాంటీన్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆక్రమించుకుని వ్యాపారం చేస్తూ పేదల పొట్ట కొట్టారని ఆయన విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నా క్యాంటీన్లను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం త్వరలో పున్నప్రారంభించాలని నిర్ణయించడంతో సోమవారం మధ్యాహ్నం స్విమ్స్ ఎదరుగా ఉన్న అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరిశీలించారు. అన్నా క్యాంటిన్ స్థలంలో ప్రైవేట్ హోటల్ నిర్వహిస్తుండటమే కాకుండా నెహ్రూమున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ స్థలాన్ని కబ్జా చేసి హెూటల్ నడస్తుండటాన్ని గుర్తించారు. అన్నా క్యాంటీన్లను వెంటనే ఖాళీ చేయాలని లేకుంటే అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు.


ముస్లింల సమస్యలు పరిష్కరిస్తాం


ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం

అసూయ, ద్వేషం వీడి త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని తిరుపతి ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు అన్నారు. ఎన్నికల వరకూ రాజకీయాలని, ఎన్నికల తరువాత అభివృద్ధే తన అజెండా అని అన్నారు. ముస్లీంల సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. ఎస్వీ యూనివర్సిటీ సమీపంలోని ఈద్గా మైదానంలో బక్రీద్ సందర్భంగా ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈద్గా స్థల వివాదాన్ని పవన్‌కల్యాణ్, చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుడు మహబూబ్ బాషా, అలీ ఖాన్, షేక్ అర్షద్ పాల్గొన్నారు.

చంద్రగిరిలో ఎంఎల్ఎ పులివర్తి నానికి ముస్లీం మత పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు. తాను ఎంఎల్ఎగా గెలిచిన తరువాత మొదటి పండుగ బక్రీద్ అని అన్నారు. బీటీఆర్ కాలనీ మసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈద్గా ప్రహరీ కూలిపోయిందని, నీటి వినియోగానికి బోరు, విద్యుదీకరణ, సిసి రోడ్డు నిర్మించాలని ముస్లీం సోదరులు కోరారు. గూడూరు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఓజిలిలో టిడిపి మండల కన్వీనర్ గుజ్జులపూడి విజయ్‌కుమార్‌నాయుడు, కంకణాల వరప్రసాద్‌నాయుడు, పాడి వెంకట సుబ్బయ్య ప్రార్థనల్లో పాల్గొన్నారు. పుత్తూరులో నమాజ్ చేసి ఆత్మీయ ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ సాహెబ్, మౌసన్ సాహెబ్ పాల్గొన్నారు. శ్రీకాళహస్తిలో ఎంఎల్ఎ బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈదులగుంట ఈద్గాతో తన తండ్రి బొజ్జలకు విడదీయరాని బంధం ఉందన్నారు. విజయ్‌కుమార్, జామియా మసీద్ ముత్తవల్లి అక్రమ, అంజాద్‌బాషా, షాకీర్‌అలీ పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా వి.కోటలో ముస్లీంలు ర్యాలీగా వెళ్లి సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్వేటినగరం పంచాయతీలోనూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇమామ్‌సాహెబ్, మౌసన్ సాహెబ్ పాల్గొన్నారు. జీడీనెల్లూరు తూగుండ్రం పంచాయతీ ఆవలకొండలో ముస్లీంలకు చెందిన చిన్నారులు, యువకులు, పెద్దలు అజాఖానాయే జహారాలో ప్రత్యేక ప్రదర్శనలు చేశారు. అంజుమన్ అబ్బాసియా కమిటీ అధ్యక్షుడు నియాజ్‌అలీ, కార్యదర్శి షాకిర్ అలీ, యగ్బాల్, రహమత్ , అంజత్ అలీ, మెహదిఅలీ, పాల్గొన్నారు. బంగారుపాళ్యంలో పాలేరు ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహించారు. పలమనేరులో ఎంఎల్ఎ అమరనాథ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కోదండ యాదవ్, నాగేశ్వరరాజు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాజాపీర్, ఆర్‌వి బాలాజీ, కిషోర్‌గౌడ్ పాల్గొన్నారు.


తిరుపతి రూరల్‌లో..


పలమనేరులో..



కార్మికులకు ఫ్లాస్కుల పంపిణీ

ప్రజాశక్తి- వరదయ్యపాలెం

ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల అనేక రోగాలు వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ స్టీల్ ఫ్లాస్కులను వాడాలని ఉపసర్పంచ్ మహేంద్ర కోరారు. సోమవారం చిన్నపాండూరు సచివాలయం ఆవరణ నందు పర్యావరణ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులకు వెళ్తున్న సుమారు 55 మంది కూలీలకు హెల్ప్ ఫౌండేషన్ ద్వారా స్టీల్ ప్లాస్క్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని, చిన్నచిన్న అజాగ్రత్తతో పెద్ద రోగాల బారిన పడి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవాలన్నారు. తగ్గించుకోకపోతే రానున్న కాలంలో క్యాన్సర్ బారినపడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని, ఇప్పటికైనా వినియోగం తగ్గించుకొని ప్రత్యామ్నయం వైపు మొగ్గుచూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అపోలో సిఎస్ఆర్ కోఆర్డినేటర్, లిఫెన్ హెల్ప్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



మురళీమోహన్‌ను సన్మానించిన 'గాలి '

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్‌ను టీడీపీ తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన్ను శాలువా, పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. గురుకుల పాఠశాల, వసతి గహంలో తొట్టంబేడు మండల విద్యార్థికి సీటు కేటాయింపుపై చొరవ చూపాలని ఎమ్మెల్యేకు మురళీ నాయుడు అభ్యర్థించారు. ఎమ్మెల్యే మురళీ వెంటనే స్పందించి డీసీవోకు ఫోన్ చేసి అడ్మిషన్ ఖరారు చేయాల్సిందిగా ఆదేశించారు. మురళి నాయుడుతో పాటు సాలి రాజా, యల్లసిరి అశోక్, తిరకాల హరి గౌడ్ ఉన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'మట్టిలో మాణిక్యాలు'

ప్రజాశక్తి - రేణిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో కార్పొరేట్‌కు ధీటుగా 600కు 560 మార్కులు సాధించిన రవీంద్రను, 555 మార్కులు వచ్చిన ఖాసీంను, 547 మార్కులు యుగంధర్‌లను అభినందించారు. 90 మంది పరీక్ష రాయగా 500కు పైగా 40 మంది విద్యార్థులు సాధించారని, మొత్తం 85 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మంత్రి సత్య కుమార్‌కు సన్మానం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, విద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన వై.సత్య కుమార్ యాదవ్‌ను టిటిడి కాంట్రాక్టర్ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు ఇచ్చి ఘనంగా సన్మానించారు, స్వామీ అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ అసోసియేషన్ నాయకులు నరసింహ యాదవ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం చిరునామా ఏదీ?

- నిండిపోయిన చెత్త కుండీలు
- స్పందించని మున్సిపల్ సిబ్బంది
- ప్రజలకు తప్పని ఇబ్బందులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలో పారిశుధ్యాన్ని పరిరక్షించాల్సిన మున్సిపల్ సిబ్బంది స్పందించక పోవడంతో నిండియిన చెత్త కుండీలు రోడ్లపై అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. రోగాలు వ్యాపించే ప్రమాదం వుందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దుస్థితి మున్సిపాల్టీలోని 14వ వార్డులో దర్శనమి స్తున్నా యి. పట్టణంలోని పురపాలక సంఘం పరిధిలో 14వ వార్డులో పారిశుద్ధ్యం లోపం వల్ల ఎక్కడ పడిన చెత్త కుప్పలు కుప్పలుగా పేర పోవడంతో వార్డు ప్రజలు పలు ఇబ్బందులు పడు తున్నారు. 19వ వార్డుకు సంబంధించిన ఓ వ్యక్తి ఇంటింటికి వెళ్లి రోజు చెత్తను తీసుకొచ్చి 14 వార్డు చివరిలో ఉన్న చెత్త కుండీలో నింపేస్తున్నారు. 14 వార్డుకు సంబంధించిన ఇంటింటికి చెత్త సేకరణ చేసే వ్యక్తి రావడం మానేశారని. వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి వారికి సంబంధించిన వారే చెత్తకుండీలో తీసుకెళ్లి వేస్తున్నారు. ప్రభుత్వం ఏమో ఇంటింటి వద్దే సిబ్బంది వచ్చి చెత్త సేకరణ చేస్తారని ఆదేశించినట్లు పేర్కొంటోంది వాటి బేఖాతరుతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఉన్న వ్యక్తిని వేరేచోట మార్చి వేరొకరిని ఇక్కడికి ఆ వ్యక్తి రావడం మానేశారని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధించిన చెత్తను ఒకే చోట వేయడంతో చెత్తకుండీ నుండి రోడ్డంతా ప్రవహిస్తున్నాయి. వార్డులకు సంబంధించిన చెత్తను ఒకే చోట వేయడంతో ఆ చెత్త కుంటి వద్ద ఆవులు, కుక్కలు వాటిని రోడ్డుపైకి లాగి వేయడంతో వాటిలో దోమల చేరి. వార్డు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పలుసార్లు ప్రజలు హెచ్చరిస్తున్నారు. 14వ వార్డులో డ్రైనేజీ కాలువలు లేక పోవడంతో మురికి నీరు వెళ్లలేక రోడ్డుపైనే నిలిచి పోయి దుర్వాసన చెందు తూ ప్రజలకు అంటూ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పలుసార్లు మున్సిపల్ శాఖ అధికారు లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతు న్నారు. కారణం డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేయాలని కోరినా అధికారు లు నిధులు లేవని కుంటి సాకు చెప్పి వదిలే స్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఒక వార్డుకు ఒకే చోట చెత్తకుండీ ఏర్పాటు చేయాలని 19 వార్డుకు సంబంధించిన చెత్తకుండీని అక్కడే ఏర్పాటు చేస్తే ఇలాంటి ఇబ్బందులు కలుగదని వార్డు ప్రజలు చెబుతున్నారు. అంతేకాకుండా వెంటనే నూతన ప్రభుత్వం స్పందించి 14 వార్డులో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



చెత్త కుండీలు నిండి రోడ్డుపై పడిన చెత్త



ఇళ్ల మధ్యే ప్రవహిస్తున్న మురుగునీరు

వీఆర్ఏ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి- వికోట : మండల పరిధిలోని కొంగటం వీఆర్ఏ మునివేంకటప్ప కుమారుడు సుబ్రహ్మణ్యం పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. బాధితుని తల్లిదండ్రుల కథనం మేరకు.. సుబ్రహ్మణ్యం భార్యా భర్తల విషయాలలో మూడో వ్యక్తి జోక్యం చేసుకుంటున్నాడని కుటుంబాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాడన్న బాధతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని తల్లిదండ్రులు తెలిపారు. ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సుబ్రహ్మణ్యంను చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్ ద్వారా కుప్పం పిఈఎస్ ఆస్పత్రికి తరలించారు.

నేడు నంజంపేట వారపు సంత వేలం

ప్రజాశక్తి- సోమల: మండలంలోని నంజంపేట పంచాయతీ వారపుసంత వేలంపాట మంగళ వారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక గ్రామసచివాలయం నందు నిర్వహించనున్నట్లు సర్పంచ్ వెంకటరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పంచాయతీ వారి నియమనిబంధనల మేరకు వేలం పాటలు పాడే పాటదారులు ప్రభుత్వం సూచించిన డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చునని పంచాయతీ కార్యదర్శి సబితా తెలిపారు.

ఎమ్మెల్యే థామస్‌కు ఘనస్వాగతం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: జీడి నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచిన మొదటిసారి వెదురు కుప్పం మండలానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌కు మోహన్ మురళి కుటుంబ సభ్యు లు ఆదివారం ఘనంగా స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే థామస్‌ను సత్కరించి కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యే థావ ఎస్ మురళి కుటుంబ సభ్యులను అప్యాయంగా పలకరించారు.



థామస్‌ను అభినందిస్తున్న మోహనమురళి కుటుంబ సభ్యులు

త్యాగం, దాన గుణాలను అలవర్చుకోవాలి : ఎమ్మెల్యే



ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యేల ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి - క్యాంపస్ : అసూయ, ద్వేషం వీడి త్యాగ నిరతిని ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎస్వీ యూనివర్సిటీ సమీపంలోని ఈద్గా మైదనాంలో బక్రీద్ సందర్భంగా ముస్లిం ల ప్రార్థనలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముస్లింలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్యాగ గుణం తోపాటు దాన గుణాన్ని చాటే బక్రీద్ సారాంశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన కోరారు. ఎన్నికల్లోనే రాజకీయాలు అని ఎన్నికల తరువాత అభివృద్ధిపై దృష్టి నిలిపామన్నారు. ముస్లింల సమస్యలను ఒక సోదరుడుగా పరిష్కరిస్తాని ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఈద్గా స్థల వివాదాన్ని పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని ఆయన మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, టిడిపి రాష్ట్ర మైనార్టీసెల్ నాయకుడు మహబూబ్ బాషా, అలీ ఖాన్, షేక్ అర్షద్ , రఫీ, హరూన్, ఖాజా మోహిద్దీన్, ముస్లీం జేఏసి ఛైర్మన్ ముర్తూజ, సింగంశెట్టి సుబ్బరా యులు, టిడిపి పట్టణాధ్యక్షులు చినబాబు పాల్గొన్నారు.


సోమల: బక్రీద్ పండుగ పర్వదినాన్ని మండలంలోని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సోమల, పెద్ద ఉప్పరపల్లి, కందూరు, నంజం పేట, నవాబుపేట, వంగసా ని వారి పల్లి గ్రామాలలో ముస్లిం సోదరులు పవిత్ర స్నానాలు ఆచరించి మసీదులలో ప్రార్థనలు చేసి అనంతరం ఊరేగింపుగా ఈద్గా వద్దకు వెళ్లి సామూహిక ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం పేదలకు మిఠాయిలను పంచిపెట్టారు.



సోమలలో

వైభవంగా శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - క్యాంపస్ : అప్పలాయగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలు సోమవారం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 6.55 నుండి 7.25 గంటల వరకు మిథున లగ్నంలో వైఖానసాగ మోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. వేదపండితుల మంత్రో చ్ఛా రణలు, మంగళవాయిద్యాల మధ్య ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 6.20 నుండి 6.55 గంటల వరకు స్వామి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద విశేషపూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు భేరితాడనం, భేరిపూజ, ధ్వజపటం, నవసంధి, శ్రీవారి మాడ వీధి ఉత్సవం, ఆస్థానం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి నూతన వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు. కంకణభట్టార్ సూర్యకుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం జరిగింది. సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు ఊంజల్‌సేవ, రాత్రి 7 నుండి 8 గంటల వరకు పెద్ద శేషవాహన సేవ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, ఇతర ఆధికారులు, ఆలయ అర్చకులు, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



పలమనేరులో అమరనాథరెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యేలు

ఎమ్మెల్యే అమర్‌నాథ్‌కు అభినందనలు

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు టిడిపి కార్యాలయంలో ఆదివారం సందడే సందడి నెలకొంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం పలమనేరు పట్టణానికి ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి శనివారం రాత్రి విచ్చేశారు. విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు, అధికారులు పెద్ద ఎత్తున ఆదివారం టీడీపీ కార్యాలయంకు చేరుకుని ఆయనకు పూలమాలలు, పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే అమర్నాథరెడ్డిని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ కలసి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
మంగళవారం
18 జూన్ 2024

సత్తాచాటిన శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్



ప్రజాశక్తి- రేణిగుంట: పట్టణంలోని గౌరీనగర్‌లోగల శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థుల 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి సత్తా చాటారని స్కూల్ కరస్పాండెంట్ ఈ.శ్రీరామ్ తెలిపారు. పది పరీక్ష ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని ఎం. పల్లవి 591 మార్కులు, అమర్ నారాయణస్వామి 585, జస్మిత 582, సాయిదర్శిని 574 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే మిగిలిన విద్యార్థులు 500 పైగా మార్కులకు సాధించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం అద్భుత విజయాలను సాధిస్తున్న ఏకైక సంస్థ శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అని అన్నారు. అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అంటే క్రమశిక్షణతో కూడిన విద్యకు మారుపేరని ప్రభుత్వంచే గుర్తించబడిన విద్యాసంస్థగా ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన మైదానంలో చదువులను చెప్పించే గొప్ప అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యను అందించడంలో తమకు తామే సాటి అన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు సులభ పద్ధతిలో గణితం నేర్చుకొనుటకు ప్రత్యేకంగా అబాకస్ క్లాసులు నిర్వహిస్తున్నామని తద్వారా విద్యార్థులు గణితంలో అత్యధిక మార్పులు సాధించడానికి వీలుంటుందని ఆయన తెలిపారు. అలాగే ఆట, పాటలు క్రీడాపోటీలలో కూడా విద్యార్థులను ప్రోత్సహించడంలో ప్రత్యేక శిక్షణా తరగతులు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కార్పొరేట్ స్కూల్స్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాల



ప్రజాశక్తి- రేణిగుంట

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పదోతరగతి పరీక్షల్లో మార్కులు సాధించి సత్తా చాటారు. 2024 సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో 116 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా అందులో వంద మంది ఉత్తీర్ణత సాధించారు. షేక్ సుమియా 583 మార్కులు, ఏ.జీవన 581, ఫాతిమా 580 మార్కులు సాధించిన ప్రైవేట్ పాఠశాలకు దీటుగా నిలిచి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధనం తెలిపారు. అంతే కాకుండా 550 మార్కుల కంటే ఎక్కువ మార్కులను ఆరుగురు సాధించగా 500లకు పైగా 20 మంది మార్కులు సాధించారని, మొత్తం 86% ఉత్తీర్ణత సాధించనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఇక్కడే ఇంటర్మీడియట్ అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయని ఇంటర్మీడియట్లో విద్యార్థులకు మంచి చదువులతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తున్నారని తెలిపారు.

రెయిన్‌బో విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి -రేణిగుంట: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని రెయిన్ బో స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ, తక్కువ ఫీజులతో మధ్యతరగతి వారికి అందుబాటులో నాణ్యమైన విద్యను అందిస్తున్న విద్యాసంస్థ రెయిన్ బో స్కూల్. రేణిగుంట పట్టణంలోని పోలీసులైన్ వీధిలో రెయిన్‌బో ఇంగ్లీస్ మీడియం స్కూల్ ప్రస్తుతం విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా క్రమశిక్షణతో కూడిన విద్యను బోధిస్తున్నారు ఇక్కడి ఉపాధ్యాయులు. విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, సేవా కార్యక్రమాలలోనూ రాణించేలా పాఠశాల కరస్పాండెంట్ అత్తవుల్లా ఖాన్ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. అతి తక్కువ ఫీజులతో పట్టణంతోపాటు మండలంలోని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించారు. అంతేకాకుండా చదువుల్లో బాగా రాణిస్తున్న కొంతమంది పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఉచితంగా చదువు చెబుతున్నారు. రెయిన్ బో విద్యార్థులు చదువులోనే కాకుండా యోగా, కరాటేలో శిక్షణ పొంది పలు పోటీల్లో బంగారు, వెండి పతకాలను సాధించారు. 2024 పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 500లకుపై మార్కులు సాధించిన 78 మంది విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి రెట్టించిన ఉత్సాహంతో నూతన విద్యానైపుణ్యంతో విద్యను అందించి మరింతగా విద్యార్థులను ప్రగతి పథం వైపు నడిపిస్తామని కరస్పాండెంట్ తెలిపారు.



'విష్ణుశ్రీ'లో అధునాతన వైద్యం

ప్రజాశక్తి- తిరుపతి సిటి

పేద రోగలకు పెన్నిధిగా, ఆత్మస్థైర్యంతో అతి తక్కువ ఫీజుతో అత్యాధునిక వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామని విష్ణుశ్రీ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టరు కె.వెంకటముని తెలిపారు. స్థానిక లీలామహల్- కరకంబాడి రోడ్డులోని మద్దిమాన్ల వద్దనున్న శ్రీరామనగర్‌లోని ఆ ఆసుపత్రి వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. విష్ణుశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్యాత్మిక నగరంలో అత్యుత్తమ వైద్య ప్రమాణాలు కలిగి, అతితక్కువ కాలంలో ప్రజలమన్ననలతో పేరు గడించిందన్నారు. విష్ణుశ్రీ హాస్పిటల్లో ముందు జాగ్రత్తతో గుండెపోటు నివారణకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నామన్నారు. గుండెపోటుని ముందస్తు జాగ్రత్తలతో నివారించవచ్చని డాక్టరు వెంకటముని పేర్కొన్నారు. సాధారణ జబ్బులకు, మధుమేహ వ్యాధికి, గుండెజబ్బులకు తీసుకోవాల్సి జాగ్రత్తలు సలహాలు, సూచనలు వివరించారు. గుండె మన శరీరంలోనే కణాలు అన్నింటికీ రక్తాన్ని పంపింగ్ చేస్తుందన్నారు. అన్నింటికీ రక్తం ద్వారా ఆక్సిజన్ ఇతర పోషకాలు సరఫరా అవుతున్నాయన్నారు. గుండె కండరాలకు రక్తం సరఫరా ఆగిపోవడాన్ని గుండెపోటు (హార్ట్ ఎటాక్) అంటారని వివరించారు. గుండెకు సంబంధించి సంపూర్ణ వివరాలకు పరీక్షలు చేయించిన తర్వాత, డాక్టర్ సలహా మేరకు నడుచుకుంటే ఏ సమస్యా ఉండదన్నారు. మధుమేహ వ్యాధిపట్ల అప్రమత్తత అవసరమన్నారు. వ్యామాలు, వాకింగ్ తప్పనిసరిగా చేయాలని, ఆహార నియమాలను పాటిస్తూ, వైద్యుల సలహామేరకు మందులను వాడితే పూర్తిగా అదుపులో ఉంచవచ్చన్నారు.



డా॥ వెంకటముని
MBBS.,MD., (General Medicine)
PGDC (Cardiology)
కన్సల్టెంట్ సీనియర్ ఫిజిషియన్ & కార్డియాలజిస్ట్
రిజిష్టర్ నెం. 45237

గుండెపోటు లక్షణాలు..

ఛాతి మధ్యలో అసౌకర్యంగా కూడిన ఒత్తిడి, బరువు ఉన్నట్లుగాని, మెలిపెట్టినట్లుగాని, నొప్పి ఉండవచ్చు. ఇలా కొన్ని నిమిషాల పాటే ఉంటుంది. ఛాతినొప్పి, కడుపుపై భాగంలో నొప్పి, లోపలవైపు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. తల తిరగడంతో పాటు చెమటలు పట్టడం లాంటి లక్షణాలు ఉంటే గుండెపోటుకు దారితీస్తుంది. ఈ లక్షణాలు ఉన్న వ్యక్తి వెంటనే దగ్గరలో ఉన్న హృద్రోగనిపుణులను సంప్రదించి, చికిత్స పొందాలి, తప్పకుండా మందులు వాడడం, రక్తంలో కొలస్ట్రాల్ శాతం తగ్గించుకోవడం, వ్యాయామం చేయడం మొదలైనవి పాటించాలన్నారు.

డయాబెటిక్, బిపి...

ప్రస్తుత ఉరుకులు పరుగుల జీవితంలో ప్రజలు అధిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. దీనివల్ల డయాబెటిక్ (షుగర్), బిపి, థైరాయిడ్ సమస్యలు అధికంగా వస్తున్నాయన్నారు. ఇలాంటి వ్యాధులకు సైతం తమ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్యపరికరాలతో, నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. అన్నిరకాల వైద్యం అత్యాధునిక సౌకర్యాలతో చేస్తున్నామని తెలిపారు. సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టరు మీనాక్షిజైన్ ద్వారా స్త్రీల సమస్యలు, గర్భవతులకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. పల్లెల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. వివరాలకు 95028 55357 నెంబరును సంప్రదించాలని కోరారు.

ఆహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

సాధ్యమైనంత వరకు ఉప్పు తగ్గించాలి. రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి పండ్లు, కూరగాయలు, కొవ్వు తక్కువగా ఉన్న పాల పదార్థాలు, పప్పుగింజలు, చేపలు బాగా తీసుకువాలి, పండ్లు, పీచు ఉన్నవి ఎక్కువగా తీసుకోవాలి.

ప్రత్యేకతలు....

ఐయోథీసియో మీటర్ (కాల్లలో స్పర్శను కనుగొనడానికి), పెరిఫెరల్ వాసువ్వకలర్ డాప్లర్ (కాళ్లలో రక్తప్రసరణను కనుగొనడానికి), నైకోకార్ట్ రీడర్, ఆటో ఆనలైజర్ (అన్ని రకాల రక్తపరీక్షలకై కంప్యూటరైజడ్ ల్యాబ్, 12 లీడ్ 6 చానల్ట్, ఇసిజి, బెడ్ల సౌకర్యం కలదు. డయాబెటిక్ ఫుట్‌కేర్ (కాలికి అయిన పుండ్లు, గాయాలు, తిమ్మర్లు, మంటలు, మేనేజ్‌మెంట్), ఒబిసిటి అధిక బరువు, లైంగిక సమస్యలకు శస్త్రచికిత్సలు చేయబడును.

చికిత్స అందించే విభాగాలు...

- జనరల్ మెడిషన్ వైద్యసేవలు.
- ఎమర్జెన్సీ మెడిసిన్.
- క్రిటికల్ కేర్, డెంటల్.
- గైనకాలజీ, ఆర్థోపెటిక్.
- ఫిడియాట్రిక్, ఇఎన్‌టి.
- ల్యాపరోస్కోపి సర్జరి, యురాలజీ.
- న్యూరాలజి, క్లినికల్ కార్డియాలజీ.
- జనరల్ సర్జరీ, న్యూరో సర్జరీ.
- ప్లాస్టిక్ సర్జరీ, ఫల్మనాలజీ.
- గ్యాస్ట్రో ఎంట్రాలజి, ఫిజియోథెరపీ, అనస్థీషియాలజి.



నాగార్జున పబ్లిక్ స్కూల్ విజయకేతనం

ప్రజాశక్తి- రేణిగుంట: పట్టణంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 2024 పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విజయకేతనం ఎగురవేసి తమ సత్తాను సాటిందని స్కూల్ కరెస్పాండెంట్ భాస్కర్ రెడ్డి తెలిపారు. రేణిగుంట పట్టణంలో నాగార్జున స్కూల్ స్థాపించి 25 సంవత్సరాలు అయ్యిందని, తమ స్కూల్ ఎప్పిటిలాగే పది ఫలితాల్లో విజయకేతనం ఎగురవేస్తూ వచ్చిందని, ఈ సారి కూడా అద్భుతమైన ఫలితాలను విద్యార్థులు సాధించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తించబడిన సంస్థ అని, తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందిస్తున్న విద్యాసంస్థ నాగార్జున పబ్లిక్ స్కూల్ అన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మునియఘనశ్రీ 589 సాధించగా మనోజ్ కుమార్ రెడ్డి 578, సంధ్యలక్ష్మీ 570, మునిపృధ్వీ 525 మార్కులు సాధించినట్లు తెలిపారు. 56 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 56 మందీ ఉత్తీర్ణత సాధించారని, అందులోనూ పస్ట్‌క్లాస్ 54 మంది, సెకండ్ క్లాస్ ఇద్దరు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.



తమ స్కూల్‌లో నర్సరీ నుంచి పదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం, నర్సరీ నుంచి 8వ తరగతి వరకు అడ్వాన్స్ ఏసీ క్లాస్ రూమ్స్, రోబోటిక్ ల్యాబ్, కంప్యూటర్ విద్య. 6వ తరగతి నుంచి ఐఐటి మెడిసిన్ ఫౌండేషన్, హెచ్‌సిఎల్ వారిచే డిటెయిల్ డిజిటల్ క్లాస్ రూమ్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బయట ట్యూషన్‌కు వెళ్లవల్సిన అవసరం లేకుండా స్కూల్‌లోనే ప్రత్యేక శిక్షణా తరగతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లోనూ ప్రత్యేకశిక్షణ ఇస్తున్నామని, కరాటే, యోగా, ఆట,పాటల పోటీలను నిర్వహించి ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని చుట్టపక్కల గ్రామాల నుంచి విద్యార్థులు రావడానికి బస్సు సౌకర్యం కూడా ఉందని తెలిపారు. పది పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.



రూ.5లకే రుచికరమైన భోజనం

అన్న క్యాంటీన్ ప్రారంభించిన కలెక్టర్
రాష్టంలోనే చిత్తూరులో మొదట ప్రారంభం : ఎమ్మెల్యే గురజాల



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చిత్తూరు పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం చిత్తూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చిత్తూరు పట్టణంలోని ఐటిఐ వద్ద చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులతో కలిసి అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం చిత్తూరు పట్టణంలోను దినసరి కూలీలు, చుట్టుపక్కల ప్రాంతాల్లోని పరిశ్రమలలో పనిచేసే వారికి అనుగుణంగా రూ.5లకే ఉదయం టిఫన్, రూ.5లకే మధ్యాహ్నం భోజనం అందించేందుకు అన్న క్యాంటీన్ ప్రారంభినచడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోని చిత్తూరు నియోజకవర్గంలో చిత్తూరు పట్టణంలో ఎమ్మెల్యే సహకారంతో అన్న క్యాంటీన్ ప్రారంభించాడానికి ఎమ్మెల్యే ముందుకు రావడం ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి అభినందనలు తెలిపారు. అన్న క్యాంటీన్‌ను కూలీలు అందరు ఉపయోగించుకోవాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాళ్ళకి భోజనం పెట్టాలన్న సంకల్పంతో సోమవారం రాష్ట్రంలోనే చిత్తూరు పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. పేదవారి ఆకలి తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఎన్నికల హామీలు ఇచ్చిన మాట ప్రకారంగా అన్న క్యాంటీన్లు ప్రారంభోత్సవం చేసుకోవడం, క్యాంటీన్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ వివిధ అధికారులందరి సహకారంతో రాష్ట్రంలోని చిత్తూరు పట్టణంలో మొదటిగా అన్న క్యాంటీన్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. జెసి మాట్లాడుతూ గతంలో అన్న క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత కలిగిందని మళ్లీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లో ప్రారంభించి కూలీలు కడుపు నింపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముందుగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం చేసి అక్కడ ఉన్న ప్రజలకు టిఫిన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె.అరుణ, శిక్షణ కలెక్టర్ హిమవంశీ, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, మాజీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ విద్యకు కేరాఫ్ అక్షర పబ్లిక్ స్కూల్

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ:

అక్షరమే అన్నింటికీ మూలం.. అటువంటి అక్షరాన్ని గ్రామీణప్రాంత విద్యార్థులకు దగ్గర చేయాలనే సంకల్పంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో స్థాపించిన పాఠశాల అక్షర పబ్లిక్ స్కూల్ అని కరస్పాండెంట్ కొండా మునిప్రతాప్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన విద్యా సంస్థ అని పేర్కొన్నారు.

అక్షర పాఠశాల ప్రత్యకతలు

- సువిశాలమైన తరగతి గదులు, ఆహ్లాదకరమైన ప్రశాంత వాతావరణం
- అన్ని రకాల వసతులతో కూడిన సైన్స్, కంప్యూటర్ ల్యాబ్
- ఒలంపియాడ్ క్లాసులు, అబాకస్, వేదిక్ మ్యాథమెటిక్స్ తరగతుల నిర్వహణ
- అత్యంత అనుభవం. అర్హత కలిగిన ఉపాధ్యాయ బందం
- కరాటే క్లాసులు, యోగ, మెడిటేషన్, క్లాసికల్ డ్యాన్స్ తరగతులు
- గేమ్స్, స్పోర్ట్స్ మీద ప్రత్యేక శ్రద్ధ. వ్యాయామ ఉపాధ్యాయునిచే శిక్షణ
- దూరప్రాంత విద్యార్థులకు స్కూల్ బస్సుల సదుపాయాలు
- తాగడానికి మినరల్ వాటర్.
- పరిశుభ్రత గల మరుగుదొడ్లు
- నిరంతరం సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ
- సీడ్ హ్యాండ్ రైటింగ్ క్లాసుల నిర్వహణ
- ఉదయం, సాయంత్రం సమయాలలో ట్యూషన్ సదుపాయం



ఎంఎల్ఎస్ పాయింట్‌లను తనిఖీ చేసిన జెసి



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎంఎల్ఎస్ పాయింట్‌లలో పంచదార, కందిపప్పు, పామాయిల్ తదితర నిత్యావసర వస్తువుల ప్యాకింగ్ తూనికలు సరిగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ చిత్తూరు ఇరువారంలోని ఎంఎల్ఎస్ పాయింట్, బంగారుపాళ్యం మండలం వ్యవసాయ మార్కెట్ వద్ద గల ఎంఎల్ఎస్ పాయింట్‌ను తనిఖీ చేసి నిత్యావసర వస్తువుల ప్యాకింగ్ తూఖాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కార్యాలయం వారి ఆదేశాల మేరకు జిల్లాలోగల అన్ని మండల స్థాయి గోదాముల్లో నిల్వ ఉన్న పంచదార, కందిపప్పు, పామాయిల్ స్టాక్, ప్యాకింగ్ పరిమాణం (తూనికలు) నిర్ధారించుటకు జిల్లాస్థాయిలో జాయింట్ కలెక్టర్ వారి ఆధ్వర్యంలో 11 మంది అధికారుల బందాలను నియమించి అన్ని గోదాములను పరిశీలించి తగు నివేదికలను సమర్పించడం జరుగుతుందని తెలిపారు. జెసి వెంట డిఎం సివిల్ సప్లై మోహన్ రావు, చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య, చిత్తూరు బంగారుపాళ్యం సిఎస్‌డిటిలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలలకు సిబిఎస్ఇ గుర్తింపు లేదు : ఎంఇఒ

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు మండల పరిధిలో ఏ ఒక్క ప్రయివేటు పాఠశాలకూ సిబిఎస్ఇ గుర్తింపు లేదని ఎంఇఒ లోకేశ్వర్‌రెడ్డి తెలిపారు. తనను కలిసిన విద్యార్థి సంఘాల నాయకులతో సోమవారం ఆయన మాట్లాడుతూ పీలేరు మండలంలోని తపశ్య స్కూల్‌తో సహా ఏ ప్రయివేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలకు సిబిఎస్ఈ గుర్తింపు లేదని పీలేరు మండల విద్యాశాఖాధికారి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్ఒసి వచ్చినంత మాత్రాన సిబిఎస్ఇ గుర్తింపు వచ్చినట్లు కాదని, సిబిఎస్ఇ నుండి ప్రత్యేక గుర్తింపు నెంబర్ కేటాయింపు ఉండాలని పేర్కొన్నారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

117 జిఒను రద్దు చేయాలి : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి- కలికిరి

గత ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన 117 జిఒ పాఠశాలల మనుగడకు ముప్పు తలపెట్టే 3, 4, 5 తరగతులు విలీనం చేసే ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని ఎపి టీచర్స్ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కుమార్ యాదవ్ ప్రభుత్వానికి సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తరగతులు విలీనం చేయడం ద్వారా విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి పాఠశాలల మూసివేతకు గురై గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు విద్య దూరమవుతుందని తెలిపారు. ఇది విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకమన్నారు. ప్రతి గ్రామంలోనూ బడి అందుబాటులో ఉండేలా, సరిపడా ఉపాధ్యాయులు నియామకం చేసి నాణ్యమైన విద్యను అందించే చర్యలు చేపట్టాలని కోరారు. 117 జిఒ వలన బడులు మూసేయడంతో పాటు ఉపాధ్యాయుల పోస్టులు రద్దయి నిరుద్యోగులకు తీవ్రనష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయలోకం ఎంత వద్దని మొత్తుకుంటున్నా గత ప్రభుత్వం మొండిగా అమలు చేసిందని దాన్ని ప్రజలూ గుర్తించారన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులైన నాడు-నేడు, పథకాల ఫోటోలు, ఆన్‌లైన్ పనుల భారం నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ఇతరత్రా పనులు అప్పగించి, ఏకోపాధ్యాయులుగా కొనసాగించడం వలన విద్యార్థులకు విద్య అందించే లక్ష్యం నెరవేరదని, తద్వారా ప్రధానంగా గ్రామీణ పేదలకు తీవ్రనష్టం వాటిల్లుతుందని తెలిపారు. పాఠశాల విద్య ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌ను తప్పించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిలను కనీసం పట్టించుకోకుండా, సరైన సౌకర్యాలు కల్పించకుండా, సమస్యలను పరిష్కరించకుండా ప్రచారయావత, కక్షసాధింపు వలే వ్యవహరిస్తూ ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న ఆయనను బాధ్యతలనుండి తప్పించాలని డిమాండ్ చేశారు.

ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా కరుణాకర్

ప్రజాశక్తి-పీలేరు

అన్నమయ్య జిల్లాకు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా మదనపల్లికి చెందిన డాక్టర్ కరుణాకర్ ఆరమడక నియమితులయ్యారు. ఈ మేరకు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షులు జె.ఎన్.రాజేంద్ర, కేంద్ర కార్యదర్శి వాసవి సోమవారం నియామక పత్రాన్ని అందించారు. 2024 జూన్ 17 నుండి 2025 జూన్ 16 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సినీ హబ్ నిర్మాణానికి ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎంతో కృషి చేస్తూందని రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. అన్నమయ్య జిల్లాలో షూటింగ్‌లకు అనువుగా ఎన్నో అతి సుందరమైన ప్రదేశాలున్నాయని, సక్రమ మార్గంలో తన వంతుగా బాధ్యతలు నిర్వర్తిస్తానని చెబుతూ, తనను అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా నియమించిన ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కి డాక్టర్ కరుణాకర్ ఆరమడక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

200 మందికి అన్నదానం

ప్రజాశక్తి-గాలివీడు

స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం సమీంలో ఏర్పాటు చేసిన మహాభారత యజ్ఞం కాలక్షేప హరిత గాన కోకిల జి.వరలక్ష్మి నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉత్తర గోగ్రహనం హరికథ కాలక్షేపానికి హాజరైన సుమారు 200 మంది గ్రామస్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు, దాతలు సాయిలోకేష్, పజలు పాల్గొన్నారు.

సిఐటియును బలోపేతం చేసినప్పుడే 'పర్స'కు నిజమైన నివాళి

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

సిఐటియు సంఘాన్ని బలోపేతం చేసినప్పుడే కార్మికోద్యమ నేత తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పర్స సత్యనారాయణకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు అన్నారు. సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ అధ్యక్షతన పర్స సత్యనారాయణ శత జయంతి సభ నిర్వహించారు. పర్సా సత్యనారాయణ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ పర్స, నండూరి ప్రసాదరావు ఇద్దరు కలిసి నిర్మించిన సంఘమే సిఐటియు అని తెలియజేశారు. నిర్మాణం కోసం చాలా కాలం కృషి చేశారని తెలియజేశారు. పర్సా సత్యనారాయణ గుంటూరు జిల్లా కంభంపాడు గ్రామంలో జన్మించారని, ఆయన వృత్తి కోసం సింగరేణి బొగ్గు గనుల దగ్గరికి వెళ్లారని పేర్కొన్నారు. అక్కడ పనిచేస్తూనే సింగరేణి కాలరీస్‌లో కార్మిక సంఘాన్ని ఎంతో కష్టపడి నిర్మించారని తెలిపారు. తర్వాత ఆయన అనేక కష్టాలు ఎదుర్కొన్నారని అనేక సంవత్సరాల పాటు అజ్ఞాత జీవితం గడపవలసి వచ్చిందని పేర్కొన్నారు. పర్స అనేక సంవత్సరాల పాటు కుటుంబానికి దూరంగా ఉన్న వారి కుటుంబ సభ్యులు ప్రధానంగా ఆయన భార్య భారతి కుటుంబాన్ని పోషించుకుంటూ పర్సాకు తోడుగా నిలబడ్డారని తెలిపారు. పర్స ఆంధ్రప్రదేశ్ సిఐటియు అధ్యక్షులుగాను, గౌరవ అధ్యక్షులుగానూ, సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులుగానూ కార్మికులోకం సంపాదికుడుగానూ అనేక సంవత్సరాలు పనిచేశారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సిఐటియు ఉద్యమం విస్తరించడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఆయన తొమ్మిదేళ్లపాటు జైలు జీవితం అనుభవించారని గుర్తు చేశారు. శాసనసభ సభ్యులుగా కొనసా గుతూనే ఆ రోజుల్లో విశాఖ ఉక్కు కోసం శాసనసభ సభ్యత్వాన్ని త్యాగం చేసిన ఘనత ఆయనకే దక్కిందని చెప్పారు. ఆయన ఉన్నంతకాలం అత్యంత నిరాడంబర జీవితాన్ని గడిపారని తెలియ జేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరా టాలకు సిద్ధం కావాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పటికీ కార్మి కులకు ఒరిగింది ఏమి లేదని, కొత్తగా ఏర్పడే ప్రభుత్వం అనుసరించే విధానాలను బట్టి మన పోరాటాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు గనుక అనుసరిస్తే అందుకు తగిన రీతిలో ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. ఆ ఉద్యమాల ఫలితంగానే మతతత్వ ప్రభుత్వ దూకుడు తగ్గించడానికి ప్రయత్నించామని పేర్కొన్నారు రాబోవు కాలంలో అంతకంటే ఎక్కువ ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఇంకా ఉందని తెలిపారు. లేబర్ కోడ్ లను ఇప్పటికీ ప్రభుత్వం రద్దు చేయలేదని ప్రభుత్వం రద్దు చేసేంతవరకు మనం పోరాటం చేయవలసిన అవసరం ఉందని తెలియజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి డి.భాగ్యలక్ష్మి ఉపాధ్యక్షులు సి.రవికుమార్, పి.శ్రీనివాసులు, డి.వెంకట్రామయ్య, పి.రాజేశ్వరి, రెడ్డెప్ప, ఎస్.శ్రీలక్ష్మి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కె.సుబ్రహ్మణ్యం రాజు, జి.బోగేశ్వరయ్య, వై.సుజాత, ఎం.పరంజ్యోతి పి.ప్రసాద్,గౌరీ, మధురవాణి, నాయకులు నందకుమార్ పాల్గొన్నారు.



పర్స సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సమస్యల వలయంలో మినీ గురుకులం

- బడి వైపు కన్నెత్తి చూడని ప్రాజెక్టు ఆఫీసర్
- రెగ్యులర్ హెచ్ఎం లేక అవస్థలు
- సిలబస్ పూర్తి చేయడంలోనూ నిర్లక్ష్యం
- నర్స్ లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

అనంతరాజుపేటలోని మినీ గురుకుల గిరిజన బాలికల పాఠశాల



ప్రజాశక్తి-రైల్వేకోడూరు

తమ పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పిస్తారని కొండంత ఆశతో విద్యార్థులను గురుకులానికి పంపుతున్న గిరిజన తల్లితండ్రులకు నేడు నిరాశే మిగులుతుంది. ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో ఏర్పాటు చేసి నడుపు తున్న మినీ గురుకులం నేడు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యారు. రైల్వేకోడూరు మండల పరిధిలోని అనంతరాజుపేట పంచాయతీలోని మినీ గురుకుల గిరిజన బాలికల పాఠశాలలో సుమారు 180 మందికిపైగా విద్యార్థులు హాస్టల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి చిట్వేలు, పుల్లంపేట మండలాల్లో గిరిజనులు (యానాదులు) 30 వేలకుపైగా జీవనం సాగిస్తున్నారు. వీరి కుటుంబాల్లోని విద్యార్థులకు నాణ్యమైన వసతితో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో గతంలో ప్రభుత్వం మినీ గురుకులం ఏర్పాటు చేసింది. పాఠశాలలో చేరే బాలికల సంఖ్య క్రమంగా ప్రతి ఏటా పెరుగుతుంది. 2011 నుంచి పాఠశాలను ప్రారంభించారు. గురుకులంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. వంట మనిషి, నర్స్, అరకొర విద్యా బోధన, శాశ్వత ప్రధానోపాధ్యాయులు వంటి సమస్యలు ఉన్నారు. గురుకులానికి చాలా కాలంగా పర్మినెంట్ హెచ్ఎం లేక ఏళ్ల తరబడి ఇన్‌ఛార్జితోనే కొనసాగడంతో అజమాయిషీ కరువై ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయుల్లో భాధ్యత కొరవడి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నాలుగవ తరగతి ఉద్యోగులైన వంట మనిషులకు సరైన వేతనాలు ఇవ్వకపోవడంతో ఎవరు కూడా విధుల్లో చేరిన పది రోజులు కూడా ఉండటం లేదు. వంట చేసే సందర్భంలో విద్యార్థులే వంట మనిషి పాత్ర పోషిస్తున్నారు. విద్యార్థులు వంట సహాయకులుగా ఉంటుండటంతో వారి విద్య కుంటుపడుతోంది. కొందరు ఉపాధ్యాయుల వల్ల బాలికలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులను కులం పేరుతో దూషించడం, అసభ్యంగా మాట్లాడటం, సక్రమంగా పాఠాలు బోధించడంలో కొందరు ఉపాధ్యాయుల్లో నిర్లక్ష్యం దోరణి ఎక్కువగా ఉంటోంది. ఉపాధ్యాయులు తమ పిల్లలను స్కూలుకు తీసుకురావడంతో సిలబస్‌పై దృష్టి సారించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. బోధించడానికి ఇబ్బందిగా మారి వారి పిల్లలను ఆలన పాలనలో ఎక్కువ సమయం గడుపుతూ సిలబస్ బోధించే విషయం పూర్తిగా విఫలమైందనే విమర్శ ఉంది. గత ఏడాదిలో పూర్వ విద్యార్థులు ఇప్పుడు ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చేరే బాలికలు ఆందోళనల వ్యక్తం చేస్తున్నారు. సోషియల్, హిందీ, మ్యాథమెటిక్స్ పూర్తిస్థాయిలో బోధించకుండా ఆన్‌లైన్ క్లాస్‌లు వినమని చెప్పడంతో విద్యార్థులు విసుగెత్తి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదో తరగతిలో మార్కులు చాలా తక్కువ రావడంతో ఎంపిసి, బైపిసి సబ్జెక్టులు తీసుకునే పరిస్థితి లేదు. ఆర్ట్స్ గ్రూప్ తీసుకొని మేము ఇంటర్‌లో చేరుతున్నామని బాలికలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇప్పుడు చదువుతున్న బాలికలకు సరైన చదువు చెప్పాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇన్ని సమస్యలు ఇక్కడ తిష్ట వేసినా నెల్లూరులో ఉంటున్న ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం బాధాకరం. మినీ గురుకుల గిరిజన బాలికల సమస్యలపై ఎప్పుడు పరిష్కారం చేయాలనే ఆలోచన చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రాజెక్టు అధికారికి చీమ గుట్టినట్లు లేకపోవడం చాలా దారుణమని గిరిజన సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్స్ లేకపోవడంతో విద్యార్థులు అనారోగ్యం బారిన పడినప్పుడు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత విద్యా సంవత్సరం నుండి పైసమస్యలు గురుకులంలో తిష్ట వేసినప్పటికీ విద్యార్థులు సర్దుబాటు చేసుకుని విద్యాభ్యాసం కొనసాగుతున్నారు. ఇప్పుడు కూడా ఆ పరిస్థితి కనబడుతుంది. ఇప్పటికైనా ఇక్కడ నెలకొన్న సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బాలికల తలితండ్రులు కోరుతున్నారు.

రహదారిని కమ్మేసిన చెట్లు



రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా మారిన ముళ్లచెట్లు

ప్రజాశక్తి - ఓజిలి: ఆర్ అండ్‌బి దారికి ఇరువైపులా చెట్లు కమ్మేయడంతో ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. రోడ్డుపై చెట్టులు పెరిగిపోయి వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఓజిలి మండల కేంద్రం నుండి నాయుడుపేట వెళ్లే ఆర్అండ్‌బి ప్రధాన రహదారి చెరువు కట్టపై రోడ్డుకు ఇరువైపులా చెట్లు అడ్డంగా ఏపుగా పెరిగాయి. నిత్యం ఈ రహదారిపై వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగుతున్నాయి. ఈ రహదారిపై ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ వాహన దారులు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని వాహన దారులు పేర్కొంటున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రహదారిపై ప్రయాణించే వాహన చోదకులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలకు నిలయంగా మారుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. మూల మలుపుల వద్ద మరింత ప్రమాదకరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలా వున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్అండ్‌బి అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా పెరిగిపోయిన చెట్లను తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రజలు , వాహనచోదకులు కోరుకుంటున్నారు.

ఎమ్మెల్యే నానికి మురళీమోహన్ అభినందనలు

ప్రజాశక్తి- రామచంద్రాపురం (తిరుపతి రూరల్): చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని పూతలపట్టు నియోజక వర్గ ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్ సోమవారం రఘునాథ రిసార్ట్స్‌లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. చంద్రగిరిలో 30 ఏళ్ల రికార్డును తిరగరాసిన పులివర్తి నానిని ప్రశంసించారు. బలమైన ప్రత్యర్థిపై గెలుపు కోసం ప్రాణాలు పణంగా పెట్టిన పులివర్తి నాని ఆయన కుటుంబ సభ్యులు పోరాటం చేశారని గుర్తు చేశారు. రికార్డు మెజార్టీతో గెలుపొంది నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇచ్చారని కితాబిచ్చారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.



నానిని అభినందిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

విద్యార్థుల సౌకర్యార్థం బస్సు ఏర్పాటు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిరం పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల బస్సు, ఆటోను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి డాక్టర్ జనార్ధన్‌రెడ్డి వాహనాలను ప్రారంభించారు. అనంతరం వాహన పూజ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు మల్లెమాల మురళి రెడ్డి మాట్లాడుతూ గూడూరు పట్టణ, చుట్టుపక్కల ఉన్న గ్రామాల విద్యార్థులకు రవాణా సౌకర్యం నిమిత్తం బస్సు, ఆటో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని తెలిపారు. పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంతో పాటు యోగ, కంప్యూటర్, వేదిక్ మ్యాథమేటిక్స్, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నైతిక ఆధ్యాత్మిక విలువలు, ఎన్ఈపి 2020 పాఠ్య ప్రణాళిక బోధించడం తమ ప్రత్యేకతలు అని పాఠశాల అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగులేటి వెంకటసుబ్బారావు, సోమిశెట్టి లక్ష్మీనరసింహా స్వామి, సమితి అధ్యక్షులు వంగా ప్రసాద్ రెడ్డి , సహకారదర్శి మయూరి శ్యామ్ యాదవ్, కోశాధికారి వాకాటి రామమోహన్, కమిటీ సభ్యులు వెంకట రమణయ్య, సనత్ కుమార్ రెడ్డి, ప్రవీణ్ కృష్ణ, విశ్వేశ్వరరావు, ప్రధానాచార్యులు రంగనాయకులు పాల్గొన్నారు.



బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన అతిథి

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలం ఆమందూరు సర్పంచ్, యువత అధ్యక్షులు గుణ యాదవ్, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాచేటి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అనాథ మృతదేహానికి మంగళవారం దహన క్రియలు నిర్వహించారు. ఆమందూరు పంచాయతీలో రైల్వే గేట్ వద్ద బిక్షాటన చేసుకుంటున్న వ్యక్తి వడదెబ్బకు గురై మృతి చెందాడు. మానవతా దృక్పథంతో సర్పంచ్ దహన క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపి, నవీన్, మనీ, చందు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడిపి విజయోత్సవ సంబరాలు

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వెంకటగిరి మండలంలోని పారువోలు , అమ్మపాలెం గ్రామల టిడిపి నాయకులు సోమవారం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. టిడిపి రాష్ట్రంలో విజయం సాధించిందని, వెంకటగిరి నియోజకవర్గ శాసన సభ్యులుగా కురుగొండ్ల రామకృష్ణ ఘన విజయం సాధించడంతో, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంగోటి నాగేశ్వరరావుకు తన నివాసంలో, టిడిపి మండల అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీరామ్ దాసు, గంగాధరానికి సేవలకు గుర్తింపుగా సన్మానించి పూలమాల వేసి జేజేలు పలికారు. పారువోలు గ్రామంలో ఎంపీపీ తంబిరెడ్డి తనుజా రెడ్డిని, శివారెడ్డి ఆ గ్రామ ప్రజలు కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎంపీపీ తంబి రెడ్డి తనుజా రెడ్డి మాట్లాడుతూ మన గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి కృషి చేద్దామని ఆ గ్రామ ప్రజలను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫారువోలు శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య, దశయ్య ,అమ్మపాలెం ముద్ద మురళి, కవులూరు పోల్ రెడ్డి, అంతటి మునస్వామి, గోవింద్ రెడ్డి పాల్గొన్నారు.

మూలస్థాన ఎల్లమ్మ ఆలయ ఛైర్మన్ రాజీనామా

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి మూల స్థాన ఎల్లమ్మ ఆలయ ఛైర్మన్ యారాసి చంద్రశేఖర్ రెడ్డి రాజీనామా చేశారు. అదే బాటలో పాలక మండలి సభ్యులు రాజీనామాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి సహకారంతో టీటీడీ, ఎండోమెంట్, తుడా, ఎమ్మెల్యే నిధులతో ఆలయ పునర్నిర్మాణం కోసం భక్తులు (దాతలు) విరాళాలతో చరిత్రలో నిలిచిపోయే విధంగా మూలస్థాన ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ వేసి ఆలయ సంప్రదాయాలు పాటిస్తూ భక్తులకు సౌకర్యాలు, అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామని పేరాసి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రతి శుక్రవారం భక్తులకు దాతలతో ఉచిత అన్నదానం, ప్రతి శుక్రవారం అమ్మవారి ఆలయంలో సాయంత్రం కొత్తగా ఊంజల సేవ ఏర్పాటు లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిం చిన యారాశి ప్రభుత్వం మార టంతో తప్పని పరిస్థితుల్లో ఆల య ఛైర్మన్ పదవికి సోమవారం రాజీనామా చేస్తున్న ట్లు మీడియా సమావేశంలో ఆయన ప్రకటిం చారు. ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆలయం అభివృద్ధికి పాలకమండలి సభ్యులతో కలిసి కృషి చేశానని తెలిపారు. ఆలయ ఛైర్మన్ గా భక్తులకు సేవ చేసే భాగ్యం కల్పించిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా మాజీ ఛైర్మన్ మోహిత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఈవో పుట్ట రామకృష్ణారెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



రాజీనామాలు సమర్పిస్తున్న
మూలస్థాన ఎల్లమ్మ ఆలయ ఛైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి

ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి' -రేణిగుంట: రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ వెంకటరత్నం ఆదేశానుసారం పొదుపు సంఘాల సంచాలకులు వి నాగరాజు సూచనల మేరకు సోమవారం రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలుపల్లి రైతులకు సంబంధించిన పశువులకు, జీవాలకు, రేణిగుంట ఏరియా వెటర్నరీ డాక్టర్ స్రవం తి బృందర సహకారంతో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరానికి విశేషమైన స్పందన లభించింది. ఈ శిబిరా నికి ఆవులు, ఎనుములు, దూడలను తీసుకొచ్చి రావ డం, తీసుకొచ్చిన అన్ని పశువులకు, దూడలకు, జీవాలకు సంబంధించి, ఎలాంటి రోగాలు, సమస్యలు ఉన్నాయి? వస్తున్నాయి వాటి నివారణోపాయాలను నీటిని, మేతను ఏ విధంగా అందించాలనే జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వాటికి తగిన టీకాలు, మందులు ఉచితంగా అందించారు. ఈ శిబిరంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్, గిరిప్రసాద్, అన్బలగన్, శంకరయ్య, స్వాతి, ట్రస్టీలు, క్లస్టర్ లీడర్లు, సంఘ లీడర్లు, గోపాల మిత్ర లోకేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ- ఒకరు మృతి

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కెవిబిపురం మండలంలో సోమవారం చోటు చేసుకుంది. సత్యవేడు మండలం పేరడం గ్రామానికి చెందిన కే మునస్వామి (35) అత్తగారిల్లు రాగిగుంటకు వచ్చి తిరుగు పయనమయ్యాడు. కెవిబిపురం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద కేవిబిపురానికి చెందిన ఓ ముస్లిం సోదరుడు, మునస్వామికి చెందిన ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కే మునస్వామి అక్కడి కక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడ్డ ముస్లిం సోదరుడిని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి పోలీసులు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షరీఫ్ తెలిపారు

రోడ్డు సమస్యను పరిష్కరించండి..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం చిందేపల్లి రోడ్డు సమస్యకు పరిష్కారం చూపాలని ఆ ఊరి ప్రజలు సోమవారం జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోటా వినుత దృష్టికి తీసుకెళ్లారు. ఈసీయల్ ఫ్యాక్టరీ యాజమాన్యం 75 ఏళ్లుగా చిందేపల్లికి వినియోగిస్తున్న రోడ్డు మార్గాన్ని గత ఏడాది ఆక్రమించి మూసి వేయించారని గ్రామస్తులు తెలిపారు. ఆ క్రమంలో రోడ్డు సమస్య కోసం ప్రాణాలు సైతం లెక్క చెయ్యకుండా ఆమరణ నిరాహారదీక్ష చేసి పోరాడిన వినుత దంపతులపై, గ్రామస్తులపై గత వైసీపీ ప్రభుత్వ పాలకులు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన విధానాన్ని గ్రామస్తులు గుర్తు చేశారు. చిందేపల్లి సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. స్పందించిన వినుత తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనసేనాని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను చిందేపల్లికి ఆహ్వానిస్తామని హామీ ఇచ్చారు.

తిరుపతి మాజీ ఎమ్మెల్యే పిఏపై చర్యలు తీసుకోవాలి: శరత్ రాయల్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన రామస్వామి, వెంకటేశ్వర్లు తిరుపతి నగర పరిధిలో పలు కబ్జాలకు పాల్పడి దోచుకున్నారని టిడిపి నాయకులు శరత్ రాయల్ ఆరోపించారు వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి హయాంలో తానే ఎమ్మెల్యే అనేలా నడుచుకుంటూ బలిజ పవన్ కు కేటాయించిన స్థలంలో 120 అంకణాలను కబ్జా చేశారన్నారు. వెంటనే బలిజ భవన్ స్థలాన్ని సర్వే చేయించి అప్పట్లో కేటాయించిన భూమికి, ప్రస్తుతం ఉన్న భూమికి తేడాను అధికారులు గుర్తించి నివేదిక ప్రభుత్వానికి ఇచ్చి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయ నగర్, 23వ డివిజన్ పరిధిలోని కేమ్ బ్రిడ్జి స్కూల్ వద్ద, ఊట గుంట వద్ద ఇలా అనేక ప్రాంతాల్లో ఆయన కబ్జాలకు తెగబడ్డారన్నారు. ఇదే విషయాలను 2020లో మీడియా ముందుకు తీసుకొచ్చానని అయితే తనపై అక్రమ కేసులు బనాయించి హౌస్ అరెస్టులు చేయించారన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు గోవర్ధన్, తరుణ్, దిలీప్, న్యాయవాది శరత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రామచంద్రయ్య

జగన్‌మోహన్ రెడ్డి ఓ నియంత: రామచంద్రయ్య

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): గత వైసిపి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన జగన్మోహన్ రెడ్డి ఓ నియంత అని మాజీ ఎమ్మెల్సీ రామచంద్రయ్య వ్యాఖ్యానించారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ అవినీతి అక్రమాలపై విచారణ కమిటీని ప్రస్తుత కూటమి ప్రభుత్వం నియమిస్తే నిజాలు వెలుగు లోకి వస్తాయన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను ఇష్టానుసారంగా మార్చి వేశారని, చరిత్రలో మిగిలి పోయేలా అవినీతి, అక్రమాలు జగన్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయన్నారు. తాను శ్రీవారి భక్తుడిగా దర్శనం కోసం వెళుతుంటానని, తిరుమలలో సంప్ర దాయాలు, నడవడిక అన్నీ తెలిసిన తనకు వైసిపి హయాంలో జరిగిన పరిపాలనలో తిరుమల సంప్రదాయాలను పక్కనపెట్టి శ్రీవారి సొమ్మును అడ్డదారుల్లో దోచుకున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి తన సామాజిక వర్గానికి చెందిన వారికి పదవులు కట్టబెట్టడంతో ఆయన దోపిడీ మొదలైందన్నారు. రాష్ట్ర ప్రజలందరినీ సమానంగానే చూస్తూ సంక్షేమ పథకాలు ఇస్తున్నా ననే ముసుగును ప్రజలు గుర్తించి తమ ఓటుతో ఇంటికి సాగనంపారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలోనే వివాదాస్పద అధికారిగా పేరు తెచ్చుకున్న ధర్మారెడ్డిని జగన్మోహన్ రెడ్డి మళ్లీ తిరుమలకు పిలిపించి తన బాబాయి వైవి సుబ్బారెడ్డిని ఛైర్మన్‌గా నియమించుకొని, అటు తరువాత తిరుపతి మాజీ శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డిని ఛైర్మన్‌గా నియమించుకుని తిరుమల శ్రీవారి సొమ్మును అక్రమ మార్గాలలో దోచుకున్నారన్నారు. నూతనంగా నియమితులైన ఈవో శ్యామలరావు టీటీడీలో జరిగిన అవినీతిపై విభాగాల వారీగా విచారిస్తే మరిన్ని అక్రమాలు బయటికి వస్తాయన్నారు. ఈ సమావేశంలో నైనారు శ్రీనివాసులు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదు: ఎమ్మెల్యే



మున్సిపాల్టీ వాటర్ సప్లై కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అధికారులను హెచ్చరించారు. గూడూరు పట్టణ సమీపంలోని విందూరు మున్సిపాల్టీ వాటర్ సప్లై కేంద్రాన్ని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు మున్సిపాల్టీలో రెండు పూటలా మంచినీళ్లు అందించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని సచివాలయ సిబ్బంది ప్రజలకు సక్రమంగా సేవలు అందించాలని ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. విందూరు మున్సిపాల్టీ వాటర్ సప్లై కేంద్రాన్ని పరిశీలించి నీటి సరఫరాపై మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుతో చర్చించారు. అనంతరం గాంధీనగర్ సమీపంలో ఉన్న టిడ్కో అపార్టుమెంట్ నివాసాల వద్ద శానిటేషన్, నీటి సరఫరాను పరిశీలించారు. స్థానికులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాన వాటర్ సప్లై కేంద్రాన్ని పరిశీలించామని కొంత స్థలం ఆక్రమణలకు గురైందని వెంటనే వాటిని తొలగిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో నీటి సరఫరాను అస్తవ్యస్తం చేశారన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నీటి సరఫరా పునరుద్ధరిస్తామని, రెండు పూటలా మంచినీళ్లు వచ్చేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో మంజూరు చేసిన టిడ్కో అపార్టుమెంట్ నివాసాలకు వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రంగులు మార్చడం అమానుషమని వెంటనే లబ్ధిదారులు కోరిన రంగులు వేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్ , పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, శివకుమార్, మస్తాన్ నాయుడు, పీట్టి నాగరాజు, రహీం, సురేంద్ర పాల్గొన్నారు .

మీ ఇంటి ముంగిటకు 'అమేజాన్ ఫ్రెష్'

ప్రజాశక్తి -తిరుపతి టౌన్



పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి, పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమేజాన్ ఫ్రెష్ 130 నగరాలకు విస్తరించినట్లు అమెజాన్ డైరెక్టర్లు శ్రీకాంత్ శ్రీ రామ్, పేర్కొన్నారు. అమేజాన్ ఇండియా. అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు, కూరగాయలను 11వేలకు పైగా రైతుల నుండి సేకరిస్తారు. '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130 నగరాల్లో అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్, బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారు. "అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్‌ను పున్న రూపుదిద్దుతోందని, భారతదేశంలో 130 పట్టణాల్లో తమ కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు తాము తాజా ఉత్పత్తి, నిత్యావసరాలు తెస్తామన్నారు. నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని అందిస్తామన్నారు. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చు, తమ ప్రతి కొనుగోలుకు విలువను చేరుస్తుందని వెల్లడించారు.

శభాష్ అనిపించిన సంప్రదాయ నామ సంకీర్తనలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

సంప్రదాయ నామ సంకీర్తనలు సోమవారం శభాష్ అనిపించాయి. స్థానిక యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రం నందు టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంయుక్త నిర్వహణలో స్థానిక పద్మావతి పురంలోని 'పాస్' మనోవికాస్ సంస్థ నిరంతరం రాత్రింబవళ్లు 24 గంటలు వారం రోజులు పాటు నిర్వహిస్తున్న సప్తగిరి సంగీత సప్తాహం కార్యక్రమం కొనసాగింది. హైదరాబాద్ బందం డాక్టర్ జొన్నలగడ్డ ఈశ్వర్ ప్రసాద్ , శ్రీ రామ్ నత్యరహిత సంప్రదాయ నామ సంకీర్తన ఆకట్టుకుంది. అదేవిధంగా సంప్రదాయ నామ సంకీర్తనా సౌరబాలలో తమిళనాడు తిరువనైక్కవల్ స్మరణే సుఖం, మహిళా నామ సంకీర్తన లతోపాటు ఇతర బందాల సంకీర్తనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

నేడు శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల కోటా విడుదల

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సెప్టెంబర్ నెల కోటాను జూన్ 18న మంగళవారం ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం జూన్ 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు జూన్ 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లను జూన్ 21వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల చేయనుంది.

తెలుగు భాషపై విద్యార్థుల్లో మక్కువ కల్పిద్దాం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)



విద్యార్థుల్లో మాతభాష తెలుగు పట్ల మక్కువను పెంచుకునేలా తరగతి గదిలో పాఠాలను బోధించాలని భాస్కరరాజు, నాదెండ్ల శ్రీమన్నారాయణ తెలిపారు. సోమవారం తిరుపతి నగర పరిధిలోని ఎంఎంబిజీ పాఠశాలలో తిరుపతి జిల్లా తెలుగు ఉపాధ్యాయుల బందం ఆధ్వర్యంలో పదవ తరగతి నూతన పాఠ్య ప్రణాళికలు, పాఠ్య పుస్తకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా నిపుణులు డాక్టర్ నెమిలేటి కిట్టన్న, గోవిందయ్య, యువశ్రీ మురళీలతో పాటల ఇతివత్తాలు, పాఠ్య బోధన, ప్రణాళికలు, వ్యాకరణాంశాలు, దినచర్య, పరీక్షలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జయరాం, ఏడుకొండలు, గురుదేవ్, మూర్తి, శేషగిరిరావు, నరేష్,శరవణ, జ్ఞాన ప్రసూన, కష్ణయ్య, సరళ, రాజేంద్ర పాల్గొన్నారు.

భక్తుల అంచనాలకు తగ్గట్టుగా సేవలు

టిటిడి విభాగాలపై ఈవో సమీక్ష



ప్రజాశక్తి - తిరుమల

తిరుమల దర్శనానికి విచ్చేసే భక్తుల అంచనాలకు తగ్గట్లుగా సేవలందించాల్సిన బాధ్యత టిటిడిపై ఉందని నూతన ఈవో జె.శ్యామలరావు అన్నారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో అన్ని విభాగాల అధిపతులతో సమగ్రంగా సమీక్షించారు. జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహ కిషోర్ పాల్గొన్నారు. ఈవో మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, సంతృప్తి చెందేలా సేవలు అందించాలన్నారు. ప్రతి విభాగంలో చెక్‌లిస్ట్, టైమ్‌లైన్, ఫీడ్‌బ్యాక్ యంత్రాంగం ఏర్పాటు చేయడంతో పాటు, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌లను సిద్ధం చేయాలని జెఇఒను ఆదేశించారు. దర్శనం, ఆన్‌లైన్ కోటా విడుదల, సేవా టికెట్లు, రిసెప్షన్ విభాగాల్లో వసతి, ఇంజినీరింగ్ పనులపై సంబంధిత అధికారులతో ఈవో సుదీర్ఘంగా సమీక్షించారు. ముళ్లకుంట ప్రాంతంలోని వసతిగృహాలు, లడ్డు కౌంటర్లను తనిఖీ చేసి భక్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎస్వీబీసీ సిఇఒ షణ్ముఖ్‌కుమార్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, డిఎల్ఒ వీర్రాజు, సిఇ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు టిటిడి నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈవో జె శ్యామల రావు చెప్పారు. శ్రీనివాసమంగాపురం, శ్రీవారి మెట్టు మార్గంలో దుకాణదారులు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు కొంతమంది భక్తులు ఫిర్యాదు చేశారు. టీటీడీ ఈవో ఆదేశాల మేరకు, జేఈఓ (విద్యా, వైద్యం) శ్రీమతి గౌతమి పర్యవేక్షణలో టీటీడీ ఎస్టేట్ అధికారి గుణ భూషణ్ రెడ్డి శ్రీవారి మెట్టు వద్ద ఉన్న మూడు షాపులను తనిఖీ చేశారు. ఇందులో షాప్ నంబర్-3లో వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో తిరుమల, తిరుపతిలలో ఎక్కడైనా భక్తులకు టీటీడీ నిర్దేశించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు. అదేవిధంగా టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయించిన షాప్ నెంబర్ -3 వినోద్ కుమార్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసి, రూ.25 వేల రూపాయలు జరిమానా విధించారు.